

# కబీర్ జ్ఞానదీపికలు

## - గాయత్రి

తొలి పలుకు

భారతీయ తాత్త్విక చరిత్రలో, ఆసక్తికలిగించే వ్యక్తిత్త్వాలలో, కబీరు ఒకరు. శరీరాడంబరాలను తృణీకరించినప్పటికీ, ఆయన సన్యాసి కాదు, గృహస్థుడే. గృహస్థ జీవన ప్రాశస్త్యాన్ని, అది ప్రేమ, ముక్తికి అందిచే అవకాశాలనీ, పరమోత్కృష్టమైన సత్యాన్ని పొందాలనే మానవ తృష్ణ తీరే రంగస్థలంగా తన గీతాలలో అభివర్ణించాడు. తన జీవితపు తొలినాళ్ళలోనే హిందూ సాధువైన రామనందులకు శిష్యుడైనారు. ఆధ్యాత్మిక సాధనలో అత్యున్నత శిఖరాలు అధిష్ఠించి, ఆ సాధనా క్రమంలో తను పొందిన అనుభూతులను తన మాతృ భాష హిందీలో గీతాగానాలాలపించేవారు. అలా పాడుకొన్న ఎన్నో గీతాలను భారతీయ ఆధ్యాత్మికలోకం ప్రోది చేసుకొని హృదయాలలో దాచుకొన్నది. అటువంటి గీతాలలో ఒక 100 గీతాలను విశ్వకవీంద్రులైన రవీంద్రనాథ్ ఠాగూర్ వారు ఎన్నుకొని, ఆంగ్ల భాషలోని అనువాదం చేశారు. రవీంద్రులపై ఈ గీతాల ప్రభావమెంతగా ఉన్నదో ఈ అనువాదాన్ని చదివితే అర్థమౌతుంది. ఆయన గీతాంజలి గీతాలకు ఒక విధంగా కబీరు తత్త్వచింతనే ప్రేరణయేమో అనిపిస్తుంది. ఈ ఆంగ్ల అనువాదాన్ని ఆధారం చేసుకొని, ప్రస్తుత అనువాదం తెనుగులో చేయబడ్డది.

కబీరు గీతాలు భక్తి భావకుసుమాలే కాదు, అధ్యాత్మిక భావనా శక్తి తరంగాలు కూడా. సర్వవ్యాపకుడైన పరమాత్మకు పరిమిత దృక్పథంతో అవధులనేర్పరచడం అంగీకారం కాదాయనకు. పరిమితుడైన మానవుడు అపరిమితుడైన పరమాత్మను దర్శించే క్రమంలో ఏర్పడే అవరోధాలను ఎలా అధిగమించాలో ప్రకటించారు. అనేక యోగ సాధనా రహస్యాలనుకూడా సరళీకరించి గీతాలుగా మలచాడు. భగవదారాధనంలో తాను ప్రేయసిగా, సతిగా, దాసునిగా, ఫకీరుగా, పశువుగా, పక్షిగా, నదిగా అనేక రూపాలుగా మారిపోయి, పరంధాముణ్ణి ప్రియునిగా, ప్రభువుగా సేవిస్తారు. తను మాత్రమే తరించాలనికాదు, తన అనుభవాలను తోటి మానవులతో పంచుకొంటూ, ఉత్తేజపరుస్తూ గీతా ప్రస్థానం చేశారు. ఎంత చిన్ని చిన్ని సున్నితమైన భావనలో, ఎంత మధురమైన అనుభూతులో ఆయన పాటల పూదోటలో పరిమళించాయి. పరమాత్మపై ఊహాగానాలు అవసరంలేదు, ప్రయత్నిస్తే సత్యానుభూతి అంతరంగంలోనే సాధ్యమౌతుందంటారు. సాధనామార్గంలో గురువు పాత్రపై అపారమైన నమ్మకముందాయనకు. సద్గురువుల ఉపేక్షను సహింపడాయన. తన గురువులైన రామానందులపై ఎన్ని మార్లో కృతజ్ఞతాపూర్వక భక్తిని చాటుకొన్నారు.

సద్గురువులు శ్రీ శృంగేరి శ్రీ శారదాపీఠాధిపతులైన శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి పాదపద్మాలు సేవించుకొన్న తరువాత ప్రచోదనమొందిన మనస్సుతో గురు అనుగ్రహానుపాత్రంగా చేసిన తొలి కవితానువాద సంకల్పమిది. గురుదైవానికి కృతిపురస్కరంగా నమస్సుమాంజలులర్పిస్తున్నా. పడుతూ, లేస్తూన్న తరంగాల్లాంటి జీవితంలో ఇది ఒక ఆధారం. ఇది మరిన్ని ఆరాధనా కుసుమాలను వికసింపచేస్తే, జీవితం ధన్యమైనట్లే.

నను గన్నతల్లి, నా అభ్యుదయమే తన జీవిత సర్వస్వంగా అనుదినం ఆకాంక్షించే, మా యమ్మ సీతామహాలక్ష్మికి ఈ కవనం అంకితం చేస్తున్నా.

ఈ అనువాదాన్ని తమ "కౌముది" ప్రముఖ అంతర్జాల తెలుసు మాసపత్రికలో ధారావాహికంగా ప్రచురించేందుకు అంగీకరించిన మిత్రులు శ్రీ కిరణ్ ప్రభ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలావిష్కరిస్తూ,

'గాయత్రి'

– 1–

I. 13. *mo ko kahân dhûnro bande*

O SERVANT, where dost thou seek Me?

Lo! I am beside thee.

I am neither in temple nor in mosque: I am neither in Kaaba nor in Kailash:

Neither am I in rites and ceremonies, nor in Yoga and renunciation.

If thou art a true seeker, thou shalt at once see Me: thou shalt meet Me in a moment of time.

Kabîr says, "O Sadhu! God is the breath of all breath."

భృత్యుడా,
ఎక్కడో వెతుకుతున్నావేం ?
ఇదిగో 'నేను' నీ ప్రక్కనే
ఆలయంలో లేను, మసీదులోనూ లేను
కాబాలో లేను, కైలాసంలోనూ లేను
కర్మలోలేనూ, కృతువులలోనూ లేను
యోగమూ లేదు, ముక్తీ లేదు
నీ సాధన సత్యమైతే
గోచరం వెనువెంటనే
యోగమూ తక్షణమే
"ఓ సాధూ, శ్వాసలన్నిటి శ్వాసే దైవము"

– 2–

I. 16. *Santan jât na pûcho nirguniyân*

It is needless to ask of a saint the caste to which he belongs; {p. 46}

For the priest, the warrior. the tradesman, and all the thirty–six castes, alike are seeking for God.

It is but folly to ask what the caste of a saint may be;

The barber has sought God, the washerwoman, and the carpenter––

Even Raidas was a seeker after God.

The Rishi Swapacha was a tanner by caste.

Hindus and Moslems alike have achieved that End, where remains no mark of distinction.

సత్పురుషుల కులాలెన్నకు
బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు
ముప్పదియారు నిమ్నజాతులూ
దైవ సాధనకు సమానులే
అపరాధం సత్పురుషుల కులాలెన్నడం
భగవంతుని చేరలేదా
మంగలి, చాకలి, కమ్మరి ?
రైదాసు కృతార్థుడు కాలేదా ?
శ్వపచుడు ఋషిత్వం పొందలేదా ?
తరతమ భేదాలు లేదు పరమార్థానికి
హిందూ ముస్లిము తేడా లేదు

(కొనసాగింపు వచ్చే సంచికలో)

COMMENTS